

ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలి: ఎస్పీ

ఆసిఫాబాద్, అక్టోబరు 7: ప్రజాఫిర్యాదులను చట్టప్రకారం పరిష్కరించాలని సిబ్బందికి ఎస్పీ డీవీ శ్రీనివాసరావు సూచించారు. సోమవార ం ప్రజావాణిలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటి తక్షణపరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల ఎస్సై, సీఐలకు ఫోన్‌చేసి మాట్లాడి సమస్యల స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు.ప్రజాసమస్యలపై ఫిర్యాదులు నేరుగాస్వీకరించి ప్రతిసోమవారం ప్రజావాణి కార్యక్రమంద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు.

గ్రామీణ క్రీడల అభివృద్ధే లక్ష్యం: కలెక్టర్



క్రీడాజ్యోతి ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, అక్టోబరు 7: గ్రామీణప్రాంతాల్లో క్రీడలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. నవంబర్‌లో నిర్వహించనున్న సీఎం కప్‌కు సంబంధించి గచ్చిబౌలి స్పోర్ట్స్ అధికారి అలెగ్జాండర్, ర్యాలీ నోడల్ అధికారి సీఐ మధుబాబు ఆధ్వర్యంలో ఒలింపిక్ జ్యోతి ర్యాలీ జిల్లాకేంద్రానికి చేరుకుంది. జిల్లాక్రీడల అధికారిని రమాదేవి అధ్యక్షతన ర్యాలీకి ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అద నపుకలెక్టర్ దాసరి వేణు, గిరిజన క్రీడాధికారిణి మీనా రెడ్డితో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల17వరకు ర్యాలీ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. గ్రామీణప్రాంతాల్లో క్రీడలను అభివృద్ధి చేయడానికి, గ్రామీణక్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎంకప్ నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, సంతోష్, బాలేష్‌గౌడ్, చరణ్, అబ్దుల్లా,శ్యాం, కోచ్‌లుతిరుపతి,రాకేష్ పాల్గొన్నారు.

ఉత్తర తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతా


మాట్లాడుతున్న డాక్టర్ వి నరేందర్‌రెడ్డి

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 7: రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉత్తర తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో పట్టభద్రుల ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రంథాలయంతో పాటు బార్‌అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు. సాయిబాబా ఆలయంలో పూజలు చేశారు. అనంతరం అంబేద్కర్, కుమురం భీం విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ఒక సేవకుడిలా పనిచేస్తానని అన్నారు.అలాగే విద్యారంగ, ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

మహాచండి అవతారంలో అమ్మవారు

కాగజ్‌నగర్/రెబ్బెన/కౌటాల, అక్టోబరు 7: దుర్గాదేవినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహాచండి దేవి అలంకరణలో దుర్గామాత దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. బాలాజీనగర్ బ్రాహ్మణవాడలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగేరెబ్బెనలోని ఇందిరానగర్‌లోని మహంకాలి ఆలయంలో అమ్మవారికి భక్తులు ఒడిబియ్యాన్ని పోశారు. ఆలయానికి ఇతర జిల్లాలనుంచి కూడా భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

బెజ్జూరు, అక్టోబరు 7: మండలకేంద్రంలో మాజీఎమ్మెల్యే కోనేరుకోనప్ప జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బషరత్‌ఖాన్, సకారాం, వెంకన్న, సాయి శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్, సతీష్, అమీరుద్దీన్, షౌకత్ అలీ, రామకృష్ణ, ఇస్తారి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

లోడ్ లారీల తరలింపు

కాగజ్‌నగర్, అక్టోబరు 7: ఎస్పీఎంలో ఉత్పత్తి చేసిన కాగితపు లోడ్‌లను ఆదివారం రాత్రి జేకే యాజమాన్యం వివిధ ట్రాన్స్‌పోర్ట్ లారీల్లో తరలించింది.పోలీసు పహారామధ్య మిల్లుగేటు నుంచి మొదలుకొని క్రాస్ రోడ్డు వరకు ఉన్న లోడ్ లారీలన్నింటిని తరలించారు. లారీ అసోసియేషన్ సభ్యులకు చెందిన లారీలను మాత్రం రోడ్డుపైనే నిలిపివేశారు. తమ సమస్య పరిష్కరించే వరకు లారీలను వెళ్లనివ్వమని పేర్కొన్నారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి

రెబ్బెన, అక్టోబరు 7: సద్దుల బతుకమ్మ వేడుకలు ఈనెల10న గోలేటి సింగరేణి హైస్కూల్‌లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు సింగరేణి జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. ఉత్సవాల్లో అందంగా ఉన్న బతుకమ్మకు ప్రథమ, ద్వితీయ, తృతీయబహుమతులు అందజేస్తామన్నారు. వీటితోపాటు 10బతుకమ్మలకు కూడా ప్రోత్సాహక బహుతులు అందజేయనున్నట్టు తెలిపారు. ఈనెల 10న సాయంత్రం 6గంటల నుంచి ప్రారంభం జరుగుతుందని పేర్కొన్నారు.

ఆంక్షలతో అవస్థలు

- జైనూర్‌లో కొనసాగుతున్న 144 సెక్షన్
- నెలరోజులు గడిచినా తొలగని ఇబ్బందులు


జైనూరు ఘటనపై వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే(ఫైల్)

ఆసిఫాబాద్, అక్టోబరు 7: జైనూరు మండలంలో పోలీసులు విధించిన ఆంక్షలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. సెప్టెంబరు4న మండలానికి చెందిన ఆదివాసీ మహిళపై హత్యాచారయత్నానికి నిరసనగా ఇరువర్గాల మధ్య జరిగిన విధ్వంసకాండతో జైనూరు మండలం అట్టుడికిపోయింది. దీంతో పోలీసు ఉన్నతాధికారులు ఏజెన్సీ మండలాలతోపాటు జైనూరులో నిషేధాజ్ఞలు విధించారు. పరిస్థితులను చక్కదిద్దేందుకు జైనూరులో 144సెక్షన్ అమలు చేశారు. నెలరోజులు పూర్తయినసమస్య కొలిక్కిరాకపోవడంతో 144సెక్షన్‌ను యథావిధిగా కొనసాగించడంతో సాధారణప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేయడంతో బ్యాంకింగ్, మీ సేవా కేంద్రాల్లో పనులు నిలిచిపోయాయి. ప్రభుత్వపాఠశాలలు కొనసాగుతుండగా ప్రైవేటుపాఠశాలలు మాత్రం తెరుచుకోలేదు. వ్యాపార, వాణిజ్య సముదాయాలు తెరుచుకోకపోవడంతో నిత్యావసరసరుకుల కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వ్యాపారాలు దెబ్బతిన్నాయి. జిల్లా ఉన్నతాధికారులు తాజాగా ఇరువర్గాల నాయకులతో వేర్వేరుగా చర్చలు జరిపినా ఫలితమివ్వలేదు. దీంతో జైనూరులో ఆంక్షలుమరికొన్నిరోజులు కొనసాగేఅవకాశాలు కనిపిస్తున్నాయి.

● తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు..

సెప్టెంబరు4 నుంచి జైనూరులో 144 సెక్షన్ అమలులో ఉండగా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఘటన జరిగిన 10 రోజుల వరకు ఆంక్షలను కఠినతరం చేయగా నిత్యావసర సరుకుల కోసం కొంత సడలింపు ఇచ్చారు. దుకాణాలు పూర్తిగా మూసివేసి ఉంచడంతో నిత్యావసరాల కొనుగోలు కోసం ఉట్నూర్, కెరమెరి, ఆసిఫాబాద్ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక రోజు వారి కూలీ పనులు చేసుకునే వారి పరిస్థితి మరీ దయనీయంగా మారింది. అటు పనిలేక ఇటు డబ్బులులేక పస్తులుండాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. జైనూరు మండలకేంద్రం నుంచి బస్సుల రాకపోకలకు అనుమతులిచ్చినా జైనూరు మండల కేంద్రానికి ఇరువైపుల రెండు కిలోమీటర్ల దూరంలోనే ప్రయాణికులను దింపివేస్తున్నారు. అక్కడే ఎక్కించుకుంటున్నారు. జైనూర్‌లో బస్సులను ఆపడం లేదు. పోలీసులు చెక్‌పోస్టులు, పికెటింగ్ పాయింట్‌లను ఏర్పాటుచేసి నిరంతరం తనిఖీలను నిర్వహిస్తున్నారు.

● కొలిక్కిరాని సమస్య..

జైనూరులో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు జిల్లా ఉన్నతాధి కారులు ఇరువర్గాల నాయకులతో వేర్వేరుగా చర్చలు కొనసాగిస్తున్నారు. ఆదివాసీసంఘాల నాయకులు ఆదివాసీచట్టాలను పకడ్బం దీగా అమలు చేయాలని, గిరిజనుల కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన 1/70, పెసా చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఆదివాసీ చట్టాలకు తూట్లు పొడిచి నివసిస్తున్న గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుండగా, మరో వర్గం నాయకులు వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని, ట్రేడ్‌లైసెన్స్‌లు ఇప్పిస్తే వ్యాపారాలు కొనసాగిస్తామని కోరుతున్నారు. దీంతో ఆదివాసీ సంఘాల నాయకులు దుకాణాలకు ట్రేడ్‌లైసెన్స్‌లు గిరిజనేతరులకు ఇవ్వవద్దని వాటిని తమకే ఇవ్వాలని పట్టుబట్టడంతో చర్చలు కొలిక్కిరావడం లేదని తెలుస్తోంది. దీంతో జైనూరులో 144సెక్షన్ యథావిధిగా కొనసాగిస్తామని అధికారులు స్పష్టం చేసినట్లు సమాచారం.

ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తాం: కలెక్టర్


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, అక్టోబరు 7: ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా కృషిచేస్తామని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, దాసరి వేణుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఆసిఫాబాద్ పట్టణం బజార్‌వాడీ, సందీప్ నగర్, బ్రాహ్మణవాడకు చెందిన ప్రజలు మున్సిపాలిటీ పరిధిలో వ్యాపారం నిర్వహిం చుకొనుటకు అనుమతి మంజూరు చేయా లని దరఖాస్తు అందజేశారు. దహెగాం మండలం మొట్లగూడ గ్రామానికి చెందిన సంచిత తాను కంప్యూటర్‌లో పీజీడీసీఏ చేశానని తనకు ఉపాధి కల్పించాలని, ఆసిఫాబాద్ మండలం బూర్గుడకు చెందిన రాజయ్య తనకు వృద్ధాప్యపెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. వాంకిడి మండలం లంజన్‌వీర గ్రామానికి చెందిన మోతీరాం తన కుటుంబసభ్యులలో భూ సంబంధిత వివాదంలో న్యాయం చేయాలని దరఖాస్తులు అందజేశారు. వాంకిడి మండలం పునుగూడ గ్రామానికి చెందిన గిర్జుబాయి తనభర్త పేరున ఖమాన గ్రామశివారులో పట్టాభూమి ఉందని, ఆయన మరణించడంతో తనపేరిట విరా సత్‌చేసి పట్టా ఇప్పించాలని అర్జీ సమర్పించారు.

వాంకిడి మండలం సరండి గ్రామానికి చెందిన నారాయణ తనపేరిట గల పట్టాభూమి వివరాలు నమోదుచేసి నూతన పట్టాపాసు పుస్తకం మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. కెరమెరి మండలం కరంజివాడ గ్రామా నికి చెందిన శ్రీనివాస్ తనపేరిటగల ఆర్‌వో ఎఫ్‌ఆర్ పట్టా భూమికి సంబంధించిన రైతు భరోసా డబ్బులు ఇప్పించాలని దరఖాస్తు అందజేశారు. దహెగాం మండలం చంద్రపల్లి గ్రామానికి చెందిన మారుతి తాను ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు పూర్తిచేసి ఉన్నందున వైద్యకళాశాలలో ఉపాధి కల్పించాలని అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం ఇప్పల్ నవేగాం గ్రామానికి చెందిన విద్యాసాగర్ తనకు దివ్యాంగ పెన్షన్ ఇప్పించాలని దరఖాస్తు అందజేశారు.

అభ్యర్థులను తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉండాలి..

డీఎస్సీ-2024లో ఎంపికైన అభ్యర్థులు ఈనెల 9న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామకపత్రాలు అందుకోనున్నందున అభ్యర్థులను తీసుకెళ్లేందుకు పూర్తిఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు, అదనపుకలెక్టర్ దీపక్‌తివారితో కలిసి టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లానుంచి అభ్యర్థులను తీసుకెళ్లేందుకు కండీషన్‌లో ఉన్న ఏడు బస్సులను సిద్ధంగా ఉంచాలని ఆర్టీసీ డిపోమేనేజర్‌ను ఆదేశించారు. అభ్యర్థులు అందరూ ముందురోజు 8వతేదీన సాయంత్రం వరకు జిల్లాకేంద్రానికి చేరుకునేలా చూడాలని జిల్లా గిరిజనాభివృద్ధి, విద్యాశాఖాధికారిని ఆదేశించారు. 9న ఉదయం 4గంటలకు బస్సులు బయలు దేరాలని ఆదేశించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా హైదరాబాద్‌కు తీసుకెళ్లి నియామకపత్రాలు తీసుకున్న తరువాత తిరిగి ఇంటికి చేరుకునేలా చూడాలన్నారు.

కాగజ్‌నగర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ పథసంచలన్


పథ సంచలన్‌లో ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు

కాగజ్‌నగర్, అక్టోబరు 7: పట్టణంలో సోమవారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మంచిర్యాల శాఖ వారి ఆధ్వర్యంలో మూడు రోజుల ప్రారంభికవర్గ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయం సేవక్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణ పలువీధుల గుండా పథసంచలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యుడు కొంగ సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఏవోకు సన్మానం

తిర్యాణి, అక్టోబరు 7: బదిలీపై వెళ్తున్న ఏవో తిరుమలేశ్వర్‌ను సోమవారం ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, రైతులు ఘనంగా సన్మానించారు. 14సంవత్సరాలు సేవలందించి బదిలీపై వెళ్తుండడంతో ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేష్, చంద్రశేఖర్, అనీల్‌గౌడ్, శ్రీనివాస్, శంకర్‌గౌడ్,శ్రీనివాస్‌గౌడ్, లచ్చన్న,రాజయ్య,తిరుపతి, సుధాకర్, బాపు, బుచ్చన్న పాల్గొన్నారు.

ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి


చెక్‌లను పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే హరీష్ బాబు

కాగజ్‌నగర్, అక్టోబరు 7: ప్రభుత్వం నుంచి విడుదలైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే హరీష్ బాబు అన్నారు. సోమవారం సీఎం రిలిఫ్‌ఫండ్ చెక్‌లను పంపిణీచేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వివిధ పథకాల అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

బీజేపీ సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాని ఎమ్మెల్యే హరీష్‌బాబు అన్నారు. సోమవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి


సబ్ కలెక్టర్‌కు అర్జీ సమర్పిస్తున్న అర్జీదారులు

కాగజ్‌నగర్, అక్టోబరు 7: ప్రజావాణి సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లా అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పెండింగ్ సమస్యలను కూడా పరిష్కరించాలన్నారు. 35మంది దరఖాస్తులు సమర్పించారు.

ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి


చెక్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ దండే విఠల్

కాగజ్‌నగర్, అక్టోబరు 7: ప్రభుత్వం నుంచి వివిధ పథకాల కింద మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పెండింగ్ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

బావిలో పడి మహిళ మృతి


అల్లూరి లక్ష్మి(ఫైల్)

బెజ్జూరు, అక్టోబరు 7: మండలంలోని లంబాడిగూడ గ్రామానికిచెందిన అల్లూరిలక్ష్మి(44) ప్రమాదవశాత్తు బావిలోపడి మృతిచెందినట్లు ఏఎస్సై మోహన్‌నాయక్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. వ్యవసాయ చేనులో పత్తిపంటకు పురుగుల మందు పిచికారి చేస్తున్న క్రమంలో స్ప్రేయర్ డబ్బాలో నీళ్లపోయడానికి లక్ష్మి సమీపంలోని వ్యవసాయ బావికి వెళ్లింది. బావిలోనీరు చేదుతుండగా ప్రమాదవశాత్తు బావిలోపడి మృతిచెందింది. మృతురాలి భర్త లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

దహెగాం, అక్టోబరు 7: మండలంలోని అయినం గ్రామ పంచాయతీ కమ్మరిదుబ్బకు చెందిన దనూరి మారుతి(45) మద్యానికి బానిసై సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఏఎస్సై రమేష్ తెలిపారు. ఆయన కథనంప్రకారం... మారుతి భార్య రమాదేవి పత్తి చేనులో పనులకు వెళ్లగా ఇంట్లో ఎవరూలేని సమయంలో మారుతి పురుగుల మందు తాగాడు. భార్య వచ్చేసరికి భర్త వాంతులు చేసుకుం టుండడం, సమీపంలో పురుగుల మందు డబ్బా కనిపించడంతో విషయం అత్త బిక్కుబాయికి తెలిపింది. వెంటనే మారుతిని 108లో కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికేమృతిచెందినట్లు తెలిపారు. మృతుడితల్లి బిక్కుబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్సై తెలిపారు.

భీం వర్ధంతి పోస్టర్ల విడుదల

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 7: కెరమెరి మండల జోడేఘాట్‌లో ఈనెల 17న నిర్వహించే భీం వర్ధంతిని వేడుకలకు సంబంధించిన పోస్టర్లను సోమవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలో విడుదల చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీసభ్యులు పెందూర్‌రాం, పెందూర్ రాజేశ్వర్, ధ్రుపదాబాయి, విజయ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.


భీం వర్ధంతి పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి



ప్రజాభవన్‌లో లాభాల వాటా పంపిణీ

మందమర్రి టౌన్, అక్టోబరు 7: సింగరేణిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లాభాలవాటాను సోమవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో పంపిణీ చేశారు. సింగరేణి సీఎండీ బలరాం, రాష్ట్ర కనీసవేతనాల సలహామండలి చైర్మన్ బి జనక్‌ప్రసాద్, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏఐటీయూసీ రాష్ట్రఅధ్యక్షుడు సీతారామయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎండీ బలరాం మాట్లాడుతూ సింగరేణిలో ఉద్యోగులకు విజయదశమిలోపు వాటా అందజేయా లనే ప్రభుత్వ ఆదేశాల మేరకు చెల్లించామని తెలిపారు. పలు కాంట్రాక్టు కార్మికులకు కూడా ఈ చెక్కులను అందజేశారు.

ఆర్కే6 గనిపై అమ్మవారి కల్యాణం

శ్రీరాంపూర్, అక్టోబరు 7: దుర్గా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆర్కే6గనిపై సోమవారం మైసమ్మతల్లి ఆలయంలో దుర్గా, మల్లికార్జున స్వామి కల్యాణం నిర్వహించారు. గనిమేనేజర్ తిరుపతి దంపతులు ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగగా, ఉద్యోగులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బెల్లంపల్లి రీజియన్‌రక్షణ జీఎం రఘు కుమార్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో రక్షణాధికారి కాదాసి శ్రీనివాస్, సర్వే అధికారి ఎస్‌పి వర్మ, సంక్షేమాధికారి సురేందర్, ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు ఎస్‌కే బాజీసైదా, ఉప ప్రధాన కార్యదర్శి ముష్కెసమ్మయ్య, పిట్‌కార్యదర్శి సంగం సదానందం పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఓసీపీలో అన్నదానం

శ్రీరాంపూర్, అక్టోబరు 7: శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీరాంపూర్ ఓసీపీలో పలుకార్యక్రమాలు నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ దంపతులు బోనం సమర్పించారు. అనంతరం అన్నదానం జరిగింది. కార్మికులు, భక్తులు భారీసంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమానికి ఓసీపీ మేనేజర్ బ్రిబ్రహ్మాజీరావు, ఏఐటీయూసీ ఉపప్రధానకార్యదర్శులు కె. వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, మైన్స్ కమిటీ, రక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దసరా సందర్భంగా గనుల్లో విందు

● ఉత్పత్తి, ఉత్పాదకతపై అవగాహన ● లాభాల వాటా పంపిణీలో ఉపముఖ్యమంత్రి భట్టి


కార్మికుడికి చెక్కు అందిస్తున్న మంత్రులు, చైర్మన్, సీఎండీ

శ్రీరాంపూర్, అక్టోబరు 7: దసరా పండుగ సందర్భంగా అన్నిగనుల్లో కంపెనీ ఖర్చుతో ఈనెల11న కార్మికులకు విందు ఏర్పాటు చేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పేర్కొన్నారు. ఉత్పత్తి వ్యయం తగ్గింపు, భవిష్యత్తు వ్యాపార విస్తరణపై వివరించాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు లాభాలవాటా పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఆయన హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతీబాపూలే ప్రజాభవన్‌లో ప్రారంభించి మాట్లాడారు. తాము లాభాల వాటా విషయంలో దాపరికం చేయలేదన్నారు. కార్మికులకు లాభాలవాటా, పండుగ అడ్వాన్స్‌మొత్తం 1261కోట్ల రూపాయలు చెల్లించనున్నట్లు తెలిపారు. త్వరలో పర్యావరణం రక్షణకు బొగ్గు పరిశ్రమలు మూసివేసే పరిస్థితి వస్తుందని, అందువల్ల సింగరేణిముందస్తుగా లిథియం తవ్వకాలు, సోలార్, విండ్‌ఎనర్జీ, ఇతరరంగాల్లో ప్రవేశించనున్నట్లు తెలిపారు. ఖాళీగా ఉన్న సింగరేణి ప్రాంతాల్లో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు, నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్మికుల వైద్యసేవలకోసం సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రులునిర్మి స్తామని, రిటైర్డ్‌కార్మికులకు వైద్యసేవల పరిమితిని 8నుంచి 10లక్షలకు పెంచుతు న్నట్లు ప్రకటించారు. అనంతరం రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడారు. కార్యక్రమానికి అధ్యక్షతవహించిన సింగరేణి సీఎండీ ఎన్‌బలరామ్ స్వాగతోపన్యాసం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కూనంనేని సాంబ శివరావు, గడ్డం వినోద్, గడ్డం వివేక్, కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఏఐటీయూసీ అధ్యక్షుడు వి సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ బిజనక్‌ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు చెక్కులు అందజేత..

లాభాలవాటా పొందిన ఎస్‌ఆర్పీ1కు చెందిన ఎస్‌డీఎల్‌ఆపరేటర్ ఆసం శ్రీనివాస్ రూ.3.24లక్షలు, మందమర్రి ఏరియా కేకే5కు చెందిన జనరల్ మజ్దూర్ కుమ్మరి జెస్సీరాజు రూ.3.10లక్షలు,ఆర్‌కే5 ఎస్‌డీఎల్ ఆపరేటర్ రూ.3.01లక్షలు, న్యూటెక్‌కు చెందిన ఎలక్ట్రీషియన్ టిశ్రీనివాస్ రూ.3లక్షలు, ఎస్‌ఆర్పీ1కుచెందిన మేడం తిరుపతి రూ.3లక్షలు, న్యూటెక్‌కుచెందిన కర్నె వెంకటేశం రూ.2.96లక్షలు, ఆర్‌కే5కు చెందిన బండారి శ్రీనివాస్ రూ.2.92లక్షలు, ఆర్‌కే7కుచెందిన దుర్గంతిరుపతి రూ.2.91 లక్షలు, ఆర్‌జీ2 ఏరియా వకీల్‌పల్లికి చెందిన ఓవర్‌మెన్ వంశీకృష్ణ రూ.2.89లక్షలు, ఆర్‌కే 6కు చెందిన సర్వేయర్ బర్లమహేందర్ 2.88 లక్షలు సాధించగా, వీరికి మంత్రులు, చైర్మన్ చెక్కులుఅందించారు. కొందరు కాంట్రాక్టు కార్మికులకు సైతం చెక్కులు ఇచ్చారు.

రిటైర్డ్ కార్మికులకు సైతం లాభాల వాటా ఇవ్వాలి: ఏఐటీయూసీ

శ్రీరాంపూర్, అక్టోబరు 7:రిటైర్డ్ కార్మికులకు సైతం లాభాల వాటా, దీపావళి బోనస్ ఇవ్వాలని ఏఐటీయూసీఉప ప్రధానకార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. గతంలో రిటైర్డ్ అయిన, మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికులకు సైతం సింగరేణి కార్మికులతోపాటే లాభాలవాటా దీపావళిబోనస్ అందించేవారని తెలిపారు. కానీ ఇప్పుడు యాజమాన్యం వారికిఎలాంటి ప్రయోజనాలు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం లాభాల్లో వాటా, దీపావళి బోనస్, రిటైర్డ్, పెరిగిన పెన్షన్ అమలయ్యే విధంగా చూడాలని కోరారు.

క్రికెట్ ఆడుతూ యువకుడి మృతి


లక్ష్మీనారాయణ (ఫైల్)

తాండూర్, అక్టోబరు 7: క్రికెట్ ఆడుతూ యువకుడు గుండె పోటుతో మృతి చెందిన ఘటన తాండూర్ మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. మంచిర్యాలలో నివాసం ఉంటూ డ్రైవర్‌గా పనిచేస్తున్న రాచకొండ లక్ష్మీ నారాయణ(39) రెండు రోజుల క్రితం స్వగ్రామం తాండూర్‌కు వచ్చాడు. విద్యాభారతి స్కూల్‌లో చదివిన పూర్వ విద్యార్థులు క్రికెట్ టోర్నమెంట్ మాదారం క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నారు. క్రికెట్‌పై ఆసక్తి ఉన్న లక్ష్మీనారాయణ స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడేందుకు వెళ్లాడు. బౌలింగ్ చేస్తుండగా హఠాత్తుగా స్పృహ తప్పి కింద పడ్డాడు. వెంటనే అతడిని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య స్రవంతి, కూతురు సిరిచందన ఉన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం : ఐదుగురిపై కేసు నమోదు

నెన్నెల, అక్టోబరు 7: ఉద్యోగం ఇప్పిస్తానని తప్పుడు అపాయింట్‌మెంట్ లెటర్ ఇచ్చి మహిళను మోసం చేసిన ఐదుగురిపై సోమవారం పోలీసులు కేసు నమోదు చేశారు. మండల కేంద్రానికి చెందిన బూరం స్వర్ణలతకు విద్యాంజలి పథకంలో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తానని నెన్నెలకు చెందిన బాపు నమ్మించాడు. రూ.1.36 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పాడు. మందమర్రికి చెందిన శ్రీనివాస్, గోదావరిఖనికి చెందిన తిరుమల, పెద్దపల్లికి చెందిన పిడుగు రవీందర్‌లు తప్పుడు అపాయింట్‌మెంట్ ఆర్డర్ సృష్టించి స్వర్ణలతకు చూపించారు. నమ్మిన స్వర్ణలత బంగారాన్ని కుదువపెట్టి వారికి జూలై 1న డబ్బులు ఇచ్చి ఆర్డర్ తీసుకున్నది. ప్రభుత్వం నూతన పథకం ప్రవేశపెట్టిందని, డీఈవో నుంచి అనుమతి తెస్తామని చెప్పడంతో హెచ్‌ఎం జాయిన్ చేసుకున్నారు. స్వర్ణలత అటెండర్‌గా 40 రోజుల పాటు డ్యూటీ చేసింది. జీతం ఇవ్వాలని హెచ్‌ఎంను కోరగా డీఈవో పర్మిషన్ లేదని, వస్తేనే వేతనం చెల్లిస్తామని చెప్పారు. అనుమానం వచ్చి లెటర్ ఇచ్చిన వ్యక్తులను నిలదీయగా రూ.1.36 లక్షలకు చెక్కు ఇచ్చారు. చెక్ బౌన్స్ కావడంతో మోసపోయానని గ్రహించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తప్పుడు ఆర్డర్‌ను గుర్తించకుండా 40 రోజులు పని చేయించుకున్న హెచ్‌ఎంతోపాటు నలుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై ప్రసాద్ పేర్కొన్నారు.

పనుల్లో పారదర్శకత కోసమే సామాజిక తనిఖీలు


సామాజిక తనిఖీ ప్రజావేదికలో పాల్గొన్న డీఆర్‌డీఏ పీడీ

కోటపల్లి, అక్టోబరు 7: ఉపాధిహామీ పనుల్లో మరింత పారదర్శకత కోసమే సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ కిషన్ అన్నారు. సోమవారం కోటపల్లిలో ఉపాధిహామీ ప్రజావేదికలో మాట్లాడారు. గ్రామాల వారీగా తనిఖీలకు సంబంధించి అధికారులు వివరాలు వెల్లడించారు. నలుగురు ఫీల్డ్ అసిస్టెంట్‌లకు రూ.9 వేల జరిమానా విధించినట్లు ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. లెక్కల్లో తేడాలు వచ్చిన 9 గ్రామాల్లో రూ.17,116 రికవరీకి ఆదేశించినట్లు వివరించారు. కొల్లూరులో రూ.1765, వెంచపల్లిలో రూ.1190, బబ్బెరచెల్కలో రూ.7345, వెల్మపల్లిలో రూ.4536 పనుల్లో తేడాలు ఉండడంతో వీటి రికవరీకి ఆదేశించామన్నారు. రాంపూర్, దేవులవాడ, బబ్బెరచెలక, శెట్‌పల్లి ఫీల్డ్ అసిస్టెంట్‌లకు జరిమానాలు విధించినట్లు వివరించారు. ఏపీవోలు బాలయ్య, వెంకటేశ్వర్, ఇటీవల బదిలీపై వెళ్లిన ఎంపీడీవో భాస్కర్, డీఆర్‌పీలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బొజ్జు

జన్నారం, అక్టోబరు 7: ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం కామన్‌పల్లి, పొన్కల్, తపాలపూర్, చింతగూడ గ్రామాల్లో పర్యటించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్‌లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అటవీ శాఖ కార్యాలయం ప్రాంగణంలో నిర్మించిన ఎఫ్‌బీవో, ఎఫ్‌ఎస్‌వో భవనాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కవ్వాల్ టైగర్ జోన్‌లోని జంతువులు, చెట్లను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.

రామ్‌లీలా ఏర్పాట్లను పరిశీలించిన జీఎం

మందమర్రిటౌన్, అక్టోబరు 7: సింగరేణి పాఠశాల మైదానంలో బతుకమ్మ గద్దెలతోపాటు రామ్‌లీలా ఏర్పాట్లను ఏరియా జీఎం దేవేందర్ పరిశీలించారు. బతుకమ్మలను నిమజ్జనం చేసే తాత్కాలిక పనులను పరిశీలించారు.

ఆయన మాట్లాడు తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈనెల 8న ఫ్యామిలీ డేను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, నాయకులు వెంకటేశ్వర్లు, రాజేశ్వర్‌రావు, ఆంతోని దినేష్, కంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరిస్తాం

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 7: ప్రజా వాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరిస్తామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల, బెల్లంపల్లి, దండేపల్లి, నస్పూర్‌లో, మందమర్రి, క్యాతనపల్లి నుంచి వచ్చిన ప్రజలు దరఖాస్తులు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 30 దరఖాస్తులు వచ్చాయన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది వేతనాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న నస్పూర్ మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్డీవోలు రాములు, హరికృష్ణ, పాల్గొన్నారు.

బెల్లంపల్లి: అసైన్డ్, ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐయూ నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ భూములను కలెక్టర్ పరిశీలించాలని కోరారు. సబ్బని రాజేంద్రప్రసాద్, పుసులేటి వెంకటేష్ పాల్గొన్నారు.

గర్మిళ్ల: ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. టెక్నికల్ టీచర్, సర్టిఫికెట్ కోర్సు, డీఎఫ్‌ఏ, ఎంఎఫ్‌ఏ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు దాదాపు లక్ష మందికిపైగా ఉద్యోగాలు లేక రోడ్డున పడుతున్నారన్నారు. వెంటనే పోస్టులను భర్తీ చేయాలన్నారు. సునీల్, దివ్య, జనార్దన్, భీమేష్, పాల్గొన్నారు.

అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే విమర్శలు సరికాదు

మందమర్రి టౌన్, అక్టోబరు 7: చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్‌రెడ్డి, సట్ల మహేందర్, ముత్యాలు అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ బాల్క సుమన్ ఏ మేరకు అభివృద్ధి చేశాడో ప్రజలందరికి తెలుసన్నారు. నియోజకవర్గంలో ఉప ఎన్నికలు వస్తాయని అనడం ఆయన రాజకీయ అవగాహన రాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. నామిని ముత్తయ్య, బండి శంకర్, గుడ్ల శ్రీను, సట్ల సంతోష్, బండి శంకర్, రాచర్ల గణేష్, రాయబారపు కిరణ్, కొత్తపల్లి రాయమల్లు, నీరటి వెంకటేష్ పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి క్రికెట్ పోటీలు

హాజీపూర్, అక్టోబరు 7: వేంపల్లిలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీలు సోమవారం ముగిసాయి. మొత్తం 9 జట్లు పాల్గొనగా వేంపల్లి, దొనబండ జట్లు ఫైనల్‌లో తలపడగా వేంపల్లి జట్టు విజేతగా నిలిచింది. ఎస్‌ఐ సురేష్‌కుమార్ వేంపల్లి జట్టుకు ట్రోఫీతో పాటు రూ.10 వేలు, దొనబండ జట్టుకు రూ.5 వేల నగదును అందించారు. ప్రతిభ, డేగ బాపు, సంజయ్, సత్తయ్యగౌడ్, ఒడ్డె బాలరాజు, డేగ రాజేశం పాల్గొన్నారు.

అమెరికా సామ్రాజ్యవాద దిష్టిబొమ్మ దహనం


మంచిర్యాలలో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 7: జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో సోమవారం వామపక్ష పార్టీల నాయకులు అమెరికా సామ్రాజ్యవాద దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు మాట్లాడుతూ మధ్య ఆసియాలోని పాలస్తీనాపై ఇజ్రాయెల్ అక్టోబర్ 7, 2023 నుంచి యుద్ధం కొనసాగిస్తుందన్నారు. యుద్ధంలో ఇప్పటికే 50వేలమంది ప్రజలు చనిపోయారన్నారు. పాలస్తీనాపై చేస్తున్న దాడులను ఆపాలని, యుద్ధవిరమణ పాటించాలని, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధోన్మాద చర్యలను ఆపాలని సోమవారం నిరసన పాటించామన్నారు. శ్రీనివాస్, లాల్‌కుమార్, మంగ, కలీందర్ అలీఖాన్, ఖాలీద్,రియాజ్,తన్వీర్ పటేల్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి: పట్టణంలోని కాంటాచౌరస్తాలో వామపక్ష పార్టీల నాయకులు అమెరికా సామ్రాజ్య వాద దిష్టిబొమ్మను దహనం చేశారు. చాంద్‌పాషా, శ్రీనివాస్, భూమయ్య, చరణ్, శంకర్, తిరుపతి, మణిరాంసింగ్, విక్రమ్ సింగ్, రాజం పాల్గొన్నారు.

ఆసిఫాబాద్: గాజా(పాలస్తీనా)పై మారణహోమం మొదలై అక్టోబరు7తో సంవత్సరమైన సందర్భంగా సోమవారం ఆసిఫాబాద్ పట్టణంలో వామపక్షపార్టీల పిలుపుమేరకు అమెరికా దిష్టిబొమ్మను దహనంచేశారు. కార్యక్రమంలో చాంద్‌పాషా, తిరుపతి, శన్ను, దినకర్, కార్తీక్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్సీ దండె విఠల్

సిర్పూర్(టి), అక్టోబరు 7: మండలకేంద్రంలోని బాలాజీవెంకటేశ్వర ఆలయాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ దండె విఠల్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామివారి శోభాయాత్రలో పాల్గొని పల్లకీని మోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతుగా నిధులు మంజూరు చేస్తానన్నారు. అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆయనవెంట నాయకులు కిషోర్, రాజు, రాజేందర్ ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి: ఎస్సై

చింతలమానేపల్లి, అక్టోబరు 7: యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్సై నరేష్ అన్నారు. సోమవారం డబ్బాగ్రామంలో శివరామ సాయియూత్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీషర్టులు అందజేశారు. యూత్‌అధ్యక్షుడు శ్రీనివాస్, బీజేపీ నాయకులు శ్రీశైలం, బాపురావు, హకీం,అలీ,వసంత్,భగవాన్,ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

లక్షెట్టిపేటరూరల్, అక్టోబరు 7: చెల్లంపేట గ్రామానికి చెందిన జైనేని భీమక్క (35) అనే వివాహిత భర్తతో గొడవపడి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. భీమక్కకు అదే గ్రామానికి చెందిన జైనేని రవితో 20 సంవత్సరాల క్రితం వివాహం కాగా పిల్లలు పుట్టలేదు. ఇద్దరు కూలీ చేసుకుని జీవిస్తున్నారు. ఇద్దరు రోజు మద్యం సేవించి గొడవపడతారని, తాగిన మైకంలో భీమక్క భర్తపై చేయి చేసుకుంటుందని కుటుంబీకులు తెలిపారు. భర్తను కొట్టి రూంలోకి వెళ్లి గడియ పెట్టుకుంది. కుటుంబీకులు వచ్చి చూసే సరికి చనిపోయి ఉన్నట్లు గ్రహించారు. మృతురాలి తమ్ముడు చేదం రాజన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సతీష్‌తెలిపారు.

బైండోవర్ అతిక్రమించిన నిందితుడికి జరిమానా

కోటపల్లి, అక్టోబరు 7: బైండోవర్‌ను అతిక్రమించి పేకాట ఆడిన శెట్‌పల్లి గ్రామానికి చెందిన కాండ్ర పోచయ్యకు లక్ష రూపాయల జరిమానా విధించినట్లు ఎస్‌ఐ రాజేందర్ తెలిపారు. గత నెల 10న పేకాటలో పోచయ్య పట్టుబడగా తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు. ఈ నెల 3న శెట్‌పల్లి పరిధిలో ఏడుగురు పేకాట ఆడుతూ పట్టుబడగా అందులో పోచయ్య ఉన్నాడని, ఇతనిపై సెక్షన్ 112(2), బీఎన్‌ఎస్ కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. న్యాయస్థానం లక్ష రూపాయల జరిమానా విధించిందన్నారు.

దాడి ఘటనలో ముగ్గురిపై కేసు

నెన్నెల, అక్టోబరు 7: ఘన్‌పూర్ గ్రామానికి చెందిన అంగలి శేఖర్, వెంకటస్వామిలపై మద్యం మత్తులో దాడి చేసిన తాండూరు మండలం కాసిపేట గ్రామానికి చెందిన ముద్దం అనిల్, సాగర్, సంజయ్‌లపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. శేఖర్, వెంకటస్వామిలు బైక్‌పై నెన్నెల వస్తుండగా వైన్‌షాపు ఎదుట రోడ్డుపై ఉన్న బైక్‌ను తీయాలని కోరగా ముగ్గురు దాడి చేశారని చెప్పారు. దూషిస్తూ కర్రలతో కొట్టడంతో బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి అరెస్టు

తాండూర్, అక్టోబరు 7: లింగధరిగూడంలో గంజాయి మొక్కలు పెంచుతున్న జయరాం అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. జయరాం ఇంటి పెరటిలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నాడు. తాండూర్ ఐబీ సుభద్ర కాలనీకి చెందిన జునైద్‌ఖాన్ ఇతరులకు విక్రయిస్తున్నాడు. జయరాం గంజాయి మొక్కలు పెంచుతున్నాడనే సమాచారం మేరకు అతని ఇంట్లో తనిఖీలు చేసి 7 మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందన్నారు. జయరాం, జునైద్‌ఖాన్‌లను అదుపులోకి తీసుకుని గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 7: పట్టణంలోని 5వ వార్డు సాయికుంటలో సోమవారం ఆవునూరి బానయ్య ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణ పాల్గొని అందజేశారు.

కలెక్టరేట్ ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

ఆసిఫాబాద్, అక్టోబరు 7: పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వం ప్రకటించిన పది లక్షల ఇన్సురెన్స్ అమలు చేయాలని సోమవారం కలెక్టరేట్ ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు జతల బట్టలు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని, ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయాలని, జీవోప్రకారం వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆసంఘం నాయకులు శ్రీకాంత్, నరేష్, రాజేందర్, శంకర్, రమేష్, అనీల్, శంకర్, రాజ్‌కుమార్, వసంత్, అశోక్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సార్‌మేడి మోతీరాంను బర్తరఫ్ చేస్తూ తీర్మానం

ఆసిఫాబాద్, అక్టోబరు 7: జిల్లాసార్‌మేడిగా కొనసాగుతున్న కుర్సింగె మోతీరాంను బర్తరఫ్ చేస్తూ సోమవారం ఆదివాసీసంఘాల నాయకులు తీర్మానించారు. తిర్యాణి మండలకేంద్రంలో గతనెల 18న ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహిం చిన సమావేశంలో మోతీరాం ఉపాధ్యాయులపై అనుచితవ్యాఖ్యలు చేయడంతో సోమవారం జిల్లాకేంద్రంలోని ఆదివాసీభవన్‌లో ఆదివాసీసంఘాల నాయకులు సమావేశమై మోతీరాంను బర్తరఫ్ చేస్తున్నట్లు తీర్మానించారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్, శంకర్, గణపతి, ప్రవీణ్, కేశవరావు, మానిక్‌రావు, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

మ్యూటేషన్ ప్రక్రియ తిరిగి ప్రారంభం

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 7: రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మేలో ఆగిపోయిన మ్యూటేషన్ ప్రక్రియ సోమవారంనుంచి తిరిగి ప్రారంభమైనట్లు సబ్‌రిజిస్ట్రార్ అప్పారావు తెలిపారు. డీఐజీ కరీంనగర్, డీఐజీ కార్డ్ ఆదేశాలతో మ్యూటేషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మేలో ఆసిఫాబాద్ గ్రామపంచా యతీని మున్సిపాలిటీగా మారుస్తూ ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. దీంతో అయిదు నెలలుగా ఆసిఫాబాద్ పట్టణంలో ఇళ్లు, ఇళ్లస్థలాలకు మ్యూటేషన్ కాకపోవడంతో తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారు. సోమవారం నుంచి మ్యూటేషన్ కావడంతో ప్రజల ఇబ్బందులు తొలిగాయి.

స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ

సిర్పూర్(టి), అక్టోబరు 7: మండలకేంద్రంలోని బాలాజీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాజన్న, తిరుపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

చింతలమానేపల్లి, అక్టోబరు 7: మండలంలోని బాలాజీఅనుకోడ రైతువేదికలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలని ఈసందర్భంగా పలువురు కొనియాడారు. కార్యక్రమంలో రిటైర్డ్‌ఆయాలు, టీచర్లను సన్మానించారు. కార్యక్రమంలో సీడీపీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్ శంకరమ్మ, కరుణ, హసీనాబేగం, పద్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

వంకులంలో చోరీ

రెబ్బెన, అక్టోబరు 7: మండలంలోని వంకులంలోని బొర్కుటేనానాజీ ఇంట్లో ఆదివారం రాత్రి చోరీ జరిగినట్టు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. బొర్కుటే నానాజీ మూడు రోజులుగా అనారోగ్యంగా ఉండటంతో కాగజ్‌నగర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటికి వచ్చాడు. తలుపులు తెరిచి చూడగా.. వస్తువులన్నీ చిందరవందరగా పడేసి ఉన్నట్టు వివరించారు. ఆరుబంగారు ఉంగరాలు, 10తులాల మెట్టెలు, వెండి లక్ష్మీప్రతిమ చోరీకి గురైనట్టు తెలిపారు. ఈమేరకు నానాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


ఇందానిలో వైద్యశిబిరం

వాంకిడి, అక్టోబరు 7: మండలంలోని ఇందాని ఆరోగ్యఉపకేంద్రంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు ప్రతినెల ఆరోగ్యపరీక్షలకు ఆసుపత్రికి రావాలని, ప్రసూతి తప్పకుండా ఆసుపత్రిలోనే అయ్యేవిధంగా వారంముందే అడ్మిట్ అవ్వాలని, గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం గురించి వివరించారు. శిబిరంలో 58మందికి పరీక్షలు నిర్వహించి జ్వరంతో బాధపడుతున్న ముగ్గురి రక్తనమూనాలను సేకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో రవిదాస్, సిబ్బందిమమత, కాంత, భగవాన్‌దాస్, ఆశాకార్యకర్తకమల పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రత్యేక పూజలు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 7: దేవీనవరాత్రుల్లో భాగంగాఅమ్మవారికి మండలవ్యాప్తంగా ప్రత్యేకపూజలు కొనసాగుతున్నాయి. జిల్లాలోకేంద్రంలోని బాలసాయిగణేష్ మండపంలో సోమవారం నిర్వహించిన పూజల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. బజార్‌వాడీ, పైకాజీనగర్, బ్రాహ్మణ్‌వాడ, బాపునగర్, తదితరకాలనీల్లో ప్రత్యేకపూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు.

నియామకం


దుర్గం రవీందర్

రెబ్బెన, అక్టోబరు 7: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కోకన్వీనర్‌గా దుర్గంరవీందర్‌ను ఎన్నిక చేస్తూ ఫోరం రాష్ట్రచైర్మన్ చీమ శ్రీనివాస్ ఒకప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో దుర్గం రవీందర్ వివిధ పోరాటలు చేసినట్టు తెలిపారు. అనంతరం దుర్గం రవీందర్ తనకు కీలకపోస్టు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డుకు మరమ్మతులు

బెజ్జూర్లు, అక్టోబరు 7: మండలంలోని కుశ్నపల్లి-సోమిని రహదారికి ఎమ్మెల్సీ దండె విఠల్ సోమవారం మరమ్మతులు చేయించారు. రోడ్డు గుంతలమయంగా మారి గ్రామస్థులు ఇబ్బందులు పడుతుండడంతో ఎమ్మెల్సీ ఆదేశాలమేరకు కాంగ్రెస్ నాయకులు తాత్కాలికంగా మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో నాయకులు హర్షద్‌హుస్సేన్, పుష్పలత, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


జాడలేని వర్షాలు.. పంట రక్షణకు పాట్లు

బెజ్జూరు, అక్టోబరు 7: కొద్ది రోజులుగా వర్షాల జాడలేకపోవడంతో వరిపంట ఎండిపోయే దశకు చేరుకుంది. దీంతో రైతులు పంటరక్షణకోసం పడరానిపాట్లు పడుతున్నారు. జిల్లాలో పెద్దగా సాగునీటి ప్రాజెక్టులు లేకపోవడంతో వర్షాధారంపైనే ఆధారపడుతుంటారు. ఈ క్రమంలో రైతులు వరిపంటను రక్షించుకునేందుకు ఆయిల్ ఇంజన్లద్వారా సాగునీరు అందిస్తున్నారు. మరోవారం రోజుల్లో వర్షాలు కురియకపోతే వరిపంట చేతికందకుండాపోయే అవకాశం ఉందని రైతులుఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టగా దిగుబడిపై ఆందోళన చెందుతున్నారు.


ఆయిల్ ఇంజన్‌తో నీటిని అందిస్తున్న రైతులు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
జిల్లా వార్తలు
5
మంగళవారం 8 అక్టోబరు 2024

రేషన్‌కార్డులు ఇచ్చేదెప్పుడు..?



మళ్లీ వాయిదా పడ్డ దరఖాస్తు ప్రక్రియ
తొమ్మిది నెలలు గడిచినా కార్డులు ఇవ్వని ప్రభుత్వం
జిల్లాలో 15వేల పై చిలుకు దరఖాస్తులు
కార్డులు లేక ప్రభుత్వ పథకాలకు దూరం

మంచిర్యాల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కొత్త రేషన్ కార్డుల జారీకి మోక్షం లభించడం లేదు. ఈనెల 2వ తేదీ నుంచి కొత్త దరఖాస్తులను స్వీకరిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ప్రక్రియను నిలిపివేసింది. దీంతో అర్హులైన వారు ఆందోళన చెందుతున్నారు. రెండేళ్ల నుంచి రేషన్ కార్డుల కోసం నిరీక్షిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు పది నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కొత్త కార్డులను జారీ చేయడం లేదు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథ కాలకు దూరం అవుతున్నారు.

రేషన్ కార్డుల జారీకి కాంగ్రెస్ హామీ...

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ 2018 వరకు రేషన్ కార్డులను జారీ చేసింది. 2018 డిసెంబర్లో జరిగిన ముందస్తు అసెంబ్లీ ఎన్నికల అనంతరం మళ్లీ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ రేషన్ కార్డుల జారీ ప్రక్రియను నిలిపి వేసింది. ఆ తర్వాత అనేకమంది దరఖాస్తులు చేసుకోగా, వాటిని 2022 సంవత్సరంలో పరిశీలించి, అందులో అర్హులైన వారికి కొత్త కార్డులను జారీ చేశారు. ఆ తరువాత వెబ్‌సైట్‌ను మూసి వేసిన ప్రభుత్వం మళ్లీ రేషన్ కార్డులు ఇవ్వలేదు.

నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే రేషన్ కార్డులు జారీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీ ఇచ్చింది. ఆ మేరకు రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ఆరు గ్యారంటీ పథకాలతోపాటు కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని ప్రకటించారు. మొదట డిసెంబర్ 9వ తేదీ నుంచి ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత పథకంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు ఉచితంగా వైద్య చికిత్సలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు పథకాలను అమలు చేసేందుకు డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ, వార్డు సభల్లో ఐదు గ్యారంటీ పథకాలు వర్తింపజేందుకు స్వీకరించిన దరఖాస్తులతోపాటు, కొత్త రేషన్‌కార్డుల కోసం కూడా అధికారులు దరఖాస్తులను స్వీకరించారు.దరఖాస్తు ప్రక్రియలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వడం, రూ. 500కే వంట గ్యాస్ పథకం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, తెలంగాణ ఉద్యమ కార్డులకు 250 గజాల స్థలంతో పాటు ఇళ్ల మంజూరు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫ రా, చేయూత కింద కొత్తగా పింఛన్ మంజూరు కోసం ప్రజాపాలన దరఖాస్తు ఫారాన్ని రూపొందించారు. కోరిన విధంగా దరఖాస్తులను పూరించిన ఆశావహులు వాటిని అధికారులకు అందజేశారు. వీటితో పాటు రేషన్ కార్డులు లేనటువంటి వాళ్ల తెల్ల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు.

జిల్లాలో 15వేల పైచిలుకు దరఖాస్తులు

జిల్లాలో రేషన్ కార్డుల కోసం 15వేల పై చిలుకు దరఖాస్తులు వచ్చాయి. వాటిని జిల్లా అధికారులు ప్రభుత్వానికి పంపించారు. ఆ తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం, పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చైర్మన్‌గా, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహా సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఉప సంఘం అర్హులైన వారికి రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేసింది. ఈ నెల 2వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రకటించినప్పటికీ, ఆ కార్యక్రమాన్ని వాయిదా వేసింది. దీంతో రేషన్ కార్డుల జారీ కోసం ఎదురు చూస్తున్న వాళ్లు నిరాశ, నిస్పృ హలకు గురవుతున్నారు. రేషన్ కార్డులు లేక మార్చి 1 నుంచి అమల్లోకి వచ్చిన రూ.500కే సబ్సిడీ వంట గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం పొందలేక పోతున్నారు. రేషన్ కార్డు ఆధారంగా రూ.2 లక్షల వరకు రైతు లకు రుణమాఫీ చేయగా, కార్డులు లేని వారికి రుణమాఫీ కాలేదు. సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి ప్రభుత్వానికి నివేదికను పంపించారు. కానీ ఇంకా రైతుల ఖాతాల్లో రుణమాఫీ నగదు జమ కాలేదు. రేషన్ కార్డు ఉంటే అందరితో పాటు తమకు కూడా రుణమాఫీ అయ్యేదనే అభిప్రాయాలు రైతుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొత్త రేషన్ కార్డులను జారీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరించాలని ప్రజలు కోరుతున్నారు.

అదృష్టం వరించేదెవరినో?

- డీఎస్సీలో ఒక్కో పోస్టుకు ముగ్గురు
- జిల్లాలో భర్తీ కానున్న 288 ఉపాధ్యాయ పోస్టులు
- పూర్తయిన సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్
- ఈ నెల 9న నియామకపత్రాల అందజేత



బెల్లంపల్లి, అక్టోబరు 7: సుదీర్ఘ కాలంగా ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం నిరీక్షిస్తున్న అభ్యర్థుల కల సాకారం కానుంది. వారం రోజుల క్రితం డీఎస్సీ ఫలితాలతో జిల్లా అభ్యర్థులు ఆనందంలో మునిగిపోయారు. ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున మెరిట్ కమ్ రోస్టర్ ప్రకారం సంబంధిత జిల్లా అధికారులు ఈ నెల 2 నుంచి 6వ తేదీ వరకు సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టారు. ఈ నెల 9న హైద్రాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులను అందించనున్నారు. ఎవరికి ఉద్యోగం వస్తుందోనని డీఎస్సీ అభ్యర్థులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

తీరనున్న ఉపాధ్యాయుల కొరత

జిల్లాలో 288 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టనున్నారు. జిల్లాలో ఉన్న 288 పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్ 70, పీఈటీ 3, ఎస్‌జీటీలు 176, స్పెషల్ ఎడ్యుకేటర్ 23, బాషా పండితులు 16 పోస్టులకు సంబంధించిన పరీక్షలో ఎంపికైన వారికి సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టారు. డీఎస్సీ పోస్టుల భర్తీలో ఎస్‌జీటీ పోస్టులు అధికంగా ఉండడంతో ఏకోపాధ్యాయ పాఠశాలలకు ఊరట కలుగనుంది.

డీఎస్సీ అభ్యర్థుల్లో ఉత్కంఠ

జిల్లాలో 288 పోస్టులకు 715 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఇందులో 663 మంది అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాలతో హాజరయ్యారు. మిగిలిన 52 మంది వివిధ కారణాలతో హాజరు కాలేదు. ఇందుకు సంబంధించి జిల్లా అధికారులు 1:3 నిష్పత్తి ప్రకారం నివేదికలను ఆన్‌లైన్‌లో పొందుపర్చారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలన ముగియడంతో ఎంపికైన అభ్యర్థులకు ఈ మెయిల్ ద్వారా కానీ ఫోన్ ద్వారా కానీ సమాచారం అందించనున్నారు. దీంతో ఎంపికైన అభ్యర్థులు ఈనెల 9న హైద్రాబాద్‌లో సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోనున్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు చేశాం
డీఈవో యాదయ్య

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో డీఎస్సీ 2024కు ఎంపికైన అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో సర్టిఫికెట్లను పరిశీలించాం. వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశాం. రాష్ట్ర విద్యాశాఖ అధికారుల దిశ నిర్దేశం ప్రకారం జిల్లాలో నియామక ప్రక్రియ కొనసాగుతుంది.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి



మాట్లాడుతున్న సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్

జన్నారం, అక్టోబరు 7: రాష్ట్ర ప్రభుత్వం పాత పింఛన్ విధానం వెంటనే అమలు చేయాలని సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాముక కమలాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ స్థానంలో పాత పింఛన్ పునరుద్ధరణ ప్రకటనకు అనుకూలంగా జీవోను జారీ చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే రాజస్థాన్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్, కర్నాటక, ఛత్తీస్‌గఢ్, పంజాబ్ రాష్ట్రాల్లో పాత పింఛన్ అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా పాత పింఛన్ వర్తింప జేస్తూ జీవో జారీ చేయాలని కోరారు. ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని కోరారు. నాయకులు ప్రకాష్, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల బాధ్యతల నుంచి తప్పించాలి



డీఆర్‌డీఏ పీడీకి వినతి పత్రం ఇస్తున్న కార్యదర్శులు

కోటపల్లి, అక్టోబరు 7: నర్సరీల బాధ్యతల నుంచి తమను తప్పించాలని సోమవారం డీఆర్‌డీఏ పీడీ కిషన్‌కు కార్యదర్శులు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో అప్పులు చేస్తూ పంచాయతీలను నడుపుతున్నామన్నారు. పంచాయతీల నిర్వహణ ఇప్పటికే భారం అవుతుండగా నర్సరీలను ఏర్పాటు చేయాలని మండల అధికారులు ఆదేశించారన్నారు. ఎర్రమట్టి, ఇసుక, ఎరువు, ప్రైమరీ బెడ్‌ల కోసం సిమెంటు, రింగులు, విత్తనాలు, నీటి సౌకర్యం, భూమి రెంటు, గ్రీన్ షెడ్ నెట్ తదితర కొనుగోలుకు ఖర్చులు కార్యదర్శులే భరించాల్సి వస్తుందన్నారు. నర్సరీల బాధ్యతల నుంచి తమను తప్పించి ఉపాధిహామీ సిబ్బందికి అందించాలని కోరారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలి

శ్రీరాంపూర్, అక్టోబరు 7: మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని పెద్దపల్లి పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి తలారి రాజు, నస్పూర్ పట్టణాధ్యక్షుడు గరిగంటి రాజయ్య డిమాండ్ చేశారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో వారు మాటాడుతూ, మున్సిపాలిటీలో దాదాపుగా 130 అవుట్ సోర్సింగ్, 86 మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి 5 నెలలుగా వేత నాలు అందలేద న్నారు. దసరా పండుగలోపు వేతనాలు విడుదల చేయాలన్నారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్‌కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 7 : జిల్లాలో షెడ్యూల్డు తెగల ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జెడ్పీ సీఈవో గణపతి, డీపీవో వెంకటేశ్వర్‌రావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి గంగారాంలతో కలిసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని షెడ్యూల్డు తెగల ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు పూర్తిస్థాయిలో ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాల్లో వంగిన, విరిగిన విద్యుత్‌స్తంభాలు, తెగిన విద్యుత్ తీగలు, 3 ఫేజ్ సమస్యలు, విద్యుత్ కనెక్షన్‌లు నివేదిక అందించాలన్నారు. పాక్షికంగా దెబ్బతిన్న అంతర్గత రహదారులు, వంతెనల మరమ్మతు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మిషన్ అంత్యోదయలో భాగంగా ఖచ్చా ఇళ్లను గుర్తించాలని, తాగునీటి సరఫరా, వాటర్ ట్యాంకులు, మిషన్ బగీరథ కనెక్షన్ల వివరాలతో నివేదిక అందించాలన్నారు. జిల్లాలో కనీసం 500 జనాభా కలిగిన గ్రామాల్లో 50 శాతం ఎక్కువ షెడ్యూల్డు తెగల వారు ఉన్న గ్రామాలను గుర్తించాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఏడీఈ బాలకృష్ణ, అధికా రులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రం ఏర్పాటు

మంచిర్యాల కలెక్టరేట్: ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన దున కలెక్టరేట్‌లో ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎల్‌సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన వారు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ అని పేర్కొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణతో పర్యాటకం అభివృద్ధి

కాసిపేట, అక్టోబరు 7: వన్యప్రాణుల సంఖ్య పెరిగితే ఆ ప్రాంతం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని ముత్యంపల్లి ఫారెస్టు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ అన్నారు. సోమవారం అటవీ శివారు ప్రాంతంలోని బుగ్గగూడం రైతులకు వన్య ప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో వన్య ప్రాణుల సంరక్షణకు పాటుపడుతూ వాటి మనుగడ అడువుల్లో ఉండేలా చేస్తే పర్యాటక రంగం అబివృద్ధితో ఉపాధి పొందే అవకాశాలుంటాయన్నారు. వన్యప్రాణులకు ఎలాంటి హానీ తలపెట్టవద్దని సూచించారు. కొత్తగా వచ్చిన వన్య ప్రాణుల సంరక్షణ చట్టం గురించి రైతులకు వివరించారు. గతంలో ఉన్న శిక్షల కంటే కొత్త చట్టంలో రెట్టింపు శిక్షలను ఖరారు చేసిందని, ఎవరూ వన్యప్రాణులకు హానీ తలపెట్ట వద్దన్నారు. పంట పొలాల సంరక్షణకు సోలార్ విద్యుత్ వాడాలని, కరెంటు వైర్లు పెట్టి వన్య ప్రాణులను వేటాడినట్లు తెలిస్తే కఠిన చర్యలుంటాయని తెలిపారు. బుగ్గవాగు పరిసర ప్రాంతంలో సీతాకోక చిలుకల ఉద్యానవనం, పక్షులను వీక్షించడానికి బర్డ్స్ వ్యూ పాయింట్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బుగ్గ దేవాలయానికి వచ్చే వారు ప్లాస్టిక్ వ్యర్థాలను పడేస్తున్నారని ఇది సరైంది కాదని తెలిపారు. ప్లాస్టిక్ వాడవద్దన్నారు. ఫారెస్టు బీట్ ఆఫీసర్ కుమారస్వామి, స్థానికులు పోచం, అంజయ్య, నారాయణ, సురేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎం కప్ టార్చ్ ర్యాలీ



మంచిర్యాలలో నిర్వహిస్తున్న ర్యాలీ

మంచిర్యాల అర్బన్, అక్టోబరు 7: జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో ప్రారంభమైన సీఎం కప్ టార్చ్ ర్యాలీ నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం వద్ద ముగిసిందని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఈ నెల 3న రాష్ట్రంలోని జిల్లాలను కలుపుతూ ప్రారంభించిన సీఎం కప్ టార్చ్ ర్యాలీ సోమవారం జిల్లాలో నిర్వహించామని తెలిపారు. ర్యాలీలో అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు. గుడిపేట నుంచి ప్రారం భించిన ర్యాలీలో 13వ బెటాలియన్ కమాం డెంట్ వెంకట రాములు, డీఎస్పీ నాగేశ్వర్‌రావు, ట్రైనింగ్ పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు. స్పోర్ట్స్ అథారిటీ డీడీ అలెక్స్, నోడల్ అధికారి ఇన్‌స్పెక్టర్ మధు, జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్‌వీరు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, డీపీవో వెంకటేశ్వర్ రావు, షెడ్యూల్ కులాల కార్పోరేషన్ అధికారి దుర్గాప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే

భీమారం(జైపూర్), అక్టోబరు 7: జైపూర్ మండలం టేకుమట్లలో ఆదివారం మధ్యాహ్నం సింగరేణి రైల్వే ట్రాక్ నిర్మాణం కోసం తీసిన గుంతలో పడి చిప్పకుర్తి రాజ్‌కుమార్ ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి సీఎండీతో మాట్లాడి కుటుంబానికి రూ. 15 లక్షల ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని, కుటుంబంలో ఒకరికి ప్రైవేటు ఉద్యోగం ఇప్పిస్తానని సోమవారం ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, బంధువులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండండి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి హరీష్ రాజ్

మంచిర్యాల అర్బన్, అక్టోబరు 7: పొగాకు ఉత్పత్తుల వల్ల కేన్సర్ లాంటి భయంకరమైన వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వాటికి దూరంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. సోమవారం ఎన్‌టీఆర్‌నగర్‌లో వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జ్వరాలు, అసంక్రమణ వ్యాధులను నివారించడానికి వైద్య పరీక్షలు చేసి చికిత్స అందించేం దుకు శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అలాగే జీవనశైలిలో మార్పుల వల్ల చాలా మంది బీపీ, షుగర్, కేన్సర్ బారిన పడుతున్నారని, ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చన్నారు. 115 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేసినట్లు చెప్పారు. కౌన్సిలర్ బదావత్ ప్రకాష్ నాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అనిత, డాక్టర్లు అనీల్, కృపావాయి, శివప్రసాద్, రమ్య, శేఖర్, ఆర్‌బీఎస్‌కే సిబ్బంది, పాత మంచిర్యాల వైద్య సిబ్బంది, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌ఓ

ఘనంగా చండీ హోమం

రామకృష్ణాపూర్, అక్టోబరు 7: దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రామకృష్ణాపూర్ రాజీవ్‌చౌక్‌లో ఫోర్ విలర్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద చండీహోమం నిర్వహించారు.

దండేపల్లి: మండల కేంద్రంలో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహాల వద్ద మహిళలు పూజలు చేశారు.

కన్నెపల్లి: రెబ్బెన గ్రామంలో దుర్గాదేవి నవరాత్రుల్లో భాగంగా దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాచండీ అవతారంలో దర్శనమివ్వగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మందమర్రిరూరల్: స్టేషన్ రోడ్డులోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదిల్‌పేటలోని దుర్గామాత మండపం వద్ద పూజలు చేశారు.

కాసిపేట: కాసిపేటలోని దుర్గామాత మండపం వద్ద సోమవారం వరక్త సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు.

ముగిసిన నీటి సహాయకుల శిక్షణ

వేమనపల్లి, అక్టోబరు 7: ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న మంచినీటి సహాయకుల శిక్షణ సోమవారం ముగిసింది. శిక్షణను మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేష్ పరిశీలించారు. మంచినీటి సరఫరా, పైపులైన్ల లీకేజీని అరికట్టడం, నీటి నాణ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్‌లు అందజేశారు. ఏఈఈ నరేష్, హెల్పర్‌లు పాల్గొన్నారు.